# నిజం

## కప్పగంతుల మల్లికార్జునరావు



'ఏటికి వ్రనీళ్ళు వద్దంట! అసలే మీ ఆరోగ్యం బాగాలేదు. స్నాన సంధ్యాదులకు ఇంట్లోనే ఏర్పాటు చేస్తాను మామగారూ. పైగా యీ రోజు...'

కోడలు సుభద్రవైపు చూచి ఆప్యాయంగా నవ్వేడు చైనులు.

అవును. ఆ రోజు ఆ యింట్లో ఏదో విపరీతం జరగబోతున్నది!

'ఫర్వాలేదమ్మా. అనాదిగా పాటిస్తున్న వో మంచి ఆచారాన్ని ఎందుకు వదులుకోవటం? త్వరగా వస్తాగా!' అంటూ చైనులు గడప దాటుతున్నాడు.

'ఒదెయ్యను కలుస్తామన్నాడు, గుర్తుందిగా మామగారూ?'

కోడలి ఆందోళన, ఆమెలోని తల్లి మనసును అర్థం చేసుకోగలడు చైనులు. 'వుండమ్మా' అంటూ గడపదాటి వీధిలోకి వెళ్ళేడు.

లోకాన్ని ఆవరించిన చీకటి యింకా పూర్తిగా పోలేదు, వెలుగు విచ్చుకోలేదు. ఆకాశంలో మబ్బులు, మూఢుడి మనస్సులోని తమస్సులా, నల్లగా వున్నాయి. చలిగాలి రివ్వున వీస్తున్నది.

నిన్న వుదయం ఆరంభమయిన వర్షం రాత్రంతా కురుస్తూనే వుంది. వో గంట క్రితమే తగ్గింది. వీధుల్లో జన సంచారం ఆరంభం కాలేదు యింకా. బురద బురదగా అయిన ఆ రోడ్డుమీద నడుస్తున్న మొదటి బాటసారి చైనులే!

అది వొకప్పుడు బ్రాహ్మణ అగ్రహారం. రెండు వేల గడపలున్న ఆ గ్రామ వీధులలో విద్వత్తు నాట్యం చేసేది. ప్రజల్లో ధర్మ నిరతి పట్ల విశ్వాసం వుండేది. నీతి తప్పితే పాపమన్న భయం వుండేది.

కాలం మారింది. విద్వత్తుకు విలువ తగ్గింది. బ్రతుకు భారం కాసాగింది. జీవితంలో వ్యాపార దృక్పథం ప్రవేశించింది. ఉన్న కాస్త భూవసతుల్ని రైతులకు అమ్ముకొని కడుపు చేత పట్టుకొని విద్వాంసులంతా తలా వో దిక్కుకూ వలస వెళ్ళేరు.

చైనులికి ఆ వూళ్ళో వో యిల్లు తప్ప ఆస్తులేం లేవు. పాండిత్యమే తనకున్న తరగని ఆస్తి. అన్నాళ్ళు బ్రతికేడు. అదే యిప్పటికీ జీవనాధారం.

అయినా చైనులికి ఆ వూరిని వదిలి వెళ్ళటానికి మనస్కరించలేదు. ధర్మాన్ని వదలలేదు. పైగా అందరూ వదిలేసిన ధర్మ రక్షణ భారాన్ని నెత్తిన వేసికొంటున్నట్టు కొడుకు రామశర్మను తన మార్గంలోకి దించేడు. తనంత పండితుని చేయాలనుకొన్నాడు.

కానీ రామశర్మకు ఆ దృష్టి, ఆ వుత్సాహం లేవు. ఫలితంగా అతని పని 'ఉభయభ్రష్టత్వం' అన్నట్టయింది. అటు తండ్రి విద్య అంటలేదు. ఇటు కొత్త వుద్యోగ విద్యల్ని నేర్చే ప్రయత్నం చేయలేదు. యిక ధర్మాన్ని ఏం వుద్ధరిస్తాడు?

చెడు సావాసాలు పట్టి చెడు తిరుగుళ్ళు తిరిగేడు. విషయలాలసతో అధర్మమార్గాలలో సంచరించాడు. కడకు భార్యను, యిద్దరు పిల్లల్ని చైనులు నెత్తిన వదిలేసి అనారోగ్యంతో కళ్ళు మూసేడు.

ఎక్కొచ్చిన చెట్టు, పండ్లు యివ్వవలసిన కాలంలో కుళ్ళిపోయి, ఆ పిదప ఎండి రాలిపోతే ఆ చెట్టును నాటిన తోటమాలికి విలాగుంటుంది? చైనులు స్థితీ అలాగే అయింది.

దుఃఖాన్ని దిగమింగుకొన్నాడు. సన్యాసాశ్రమాన్ని స్వీకరించి శాంతంగా జీవితాన్ని గడుపుదామనుకుంటున్న తరుణంలో తిరిగి కుటుంబ జంఝాటంలో పడక తప్పలేదు.

కానీ అప్పటికి విద్వత్తుకు విలువ పూర్తిగా పోయింది. వేదార్థాలని ఉపనిషత్ సారాలని గ్రహించే తీరిక, వోపిక, వుత్సాహాలు ఎవరికున్నాయ్? అన్ని వృత్తులలోలాగానే బ్రాహ్మణ వృత్తిలోనూ ఆముదపు చెట్లు మహావృక్షాలుగా చెలామణి కాసాగేరు. పాండిత్యం, నీతి, ధర్మం - అన్న పదాలు అర్థాలు మార్చుకోసాగేయి.

అంచేత కొడుకు విషయంలో చేసిన తప్పును మనవడు మనవరాలు లను ఇంగ్లీషు చదువులో చేర్పించి, దిద్దుకొన్నాడు. వాళ్ళిద్దరూ, సహజ ఎరువులు తిని ఎదిగిన మొక్కల్లా, చైనులు పర్యవేక్షణలో చదువుల్లో రిక్కొచ్చారు.

కృష్ణశాస్త్రి యమ్మెస్సీ పాసయ్యాడు. లలిత డిగ్రీ చివరి సంవత్సరంలోకి వచ్చింది. తన బాధ్యతలు తీరి, కష్టాలు గట్టెక్కే కాలం వచ్చిందని సంతోషించాడు చైనులు. శేష జీవితాన్ని వైరాగ్యసాధనలో గడపుదామనుకొన్నాడు.

కానీ . ? ?

* * *

"జయాయ జయభద్రాయ హర్యశ్వాయ
నమోనమః
నమో నుస్సహస్రాంశో ఆదిత్యాయ
నమోనమః"

## నిషా

సూర్యుడికి అభిముఖంగా నదిలో నిలబడి ఆదిత్య హృదయాన్ని పారాయణ చేయటం చిన్నప్పటి నుంచీ చైనులు ప్రాతఃకాల విధులో వొకటి. ఆవేళ ఆకాశంలో సూర్యుడివి, నల్లటి మబ్బులు కట్టిపడేసి నిర్బంధంలో వుంచేయి. అయినా చైనులు కళ్ళముందు అద్భుతమైన అరుణకాంతే!

అధర్మాన్ని శిక్షించి ధర్మాన్ని రక్షించే వాడిలా సూర్యుడు మబ్బుల్ని చీల్చుకొని, తెల్లటి వెలుగును, వెచ్చటి కాంతిని, లోకం మీద ప్రసరించాడు. చైనులు తనువు వొక్కసారిగా పులకరించింది. నదిలో పరవళ్ళు తొక్కే నీరులా ఆయన హృదయంలో ఆలోచనలు పరవళ్ళు తొక్కేయి మళ్ళీ.

'నా యింటికి చుట్టుకొన్న చీకటి పోయేదెలా?'

ఆదిత్యునికి అర్ఘ్యం వదిలి నమస్కరించి వొడ్డుకు వచ్చాడు చైనులు. బట్టలు పిండి కట్టుకొని, రాగిచెంబు నిండా నీళ్ళు ముంచుకొని గృహోన్ముఖుడయ్యాడు.

కృష్ణశాస్త్రి లలిత ఎదిగిన వో భారతీయ యువకుడు - యువతి! యిరువురికీ రెండు సమస్యలు!

కుటుంబ జీవితంలో చీకటి కోణాలు!

యమ్మెస్సీ పాసయిన కృష్ణశాస్త్రి నిరుద్యోగి. తిరగని వూరు లేదు. ఇంటర్వ్యూకి వెళ్ళని ఆఫీసుకి లెక్కలేదు. ఖర్చయిన డబ్బు వివరాలున్నాయి. మనస్తాపమే లాభం!

వారం క్రితమే ఢిల్లీనుంచి మరో వారంలో ఇంటర్వ్యూకి పిలుపు.

"నా పుట్టుకే నాకు శాపం తాతయ్యా, నాకు వుద్యోగం రాదు. ఇంటర్వ్యూలు వొట్టి ఫార్సులు, నేను వెళ్ళను" భీష్మించుకు కూర్చున్నాడు.

ఎక్కువ సాధించుకొన్న రామశర్మ ఎండిపోవటానికి కారణం స్వయంకృతాపరాధం. కానీ కృష్ణశాస్త్రి యువకుడుగా తన ధర్మాన్ని తాను నెరవేర్చాడు. అతను అలా నిరాశా నిస్పృహాల్లో కృంగిపోవటానికి కారణం ఏమిటి? ఆ దోషం వ్యక్తిలో వుందా? వ్యవస్థలో వుందా?

అతడిలో ఆత్మస్థైర్యాన్ని పెంచటానికన్నా ముందని ఢిల్లీకి ఆ యింటర్వ్యూకి పంపాలి - కానీ తనకా శక్తి ఏది?

ఆలోచిస్తూనే ఆగేడు చైనులు. వచ్చిన దారిన కాకుండా ప్రక్కగా ఉన్న వో బాటన నడవసాగేడు. ఆ బాట హరిజన వాడమీదుగా వూళ్ళోకి వెళ్తుంది.

యిక లలిత -


# చలికాలంలో వెచ్చదనం అనుభవించండి

# కేసరి జీవన్

## సేవించండి

శుద్ధమైన కేసరి కల్గిన స్వాదిష్టమైన టానిక్
సంవత్సరం పొడుగునా ఆరోగ్యవంతంగా ఉంచుతుంది

- శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది
- దగ్గు, జలుబును అరికట్టుతుంది
- శారీరక, మానసిక అలసట, అశాంతిని తొలగిస్తుంది
- రోజంతా శక్తివంతంగా వుండటానికి తోడ్పడుతుంది.

ఉపయోగకరమైన క్రొత్త ప్యాక్‌లో




ఝండూ

3 BROTHERS/ZKJ/12881 TEL

కృష్ణశాస్త్రిలా లలిత సుఖదుఃఖాలను పైకి చెప్పుకోదు అంతర్ముఖి ఆమె మనసులో ఆలోచన తెల్సుకోటం చాలా కష్టం మాట అమిత మట్టసం.

ఆమె తనకావాల్సిందేమీ అడగదు. తల్లి కని పెట్టి తీర్చాల్సిందే

'లలిత పెద్దదయిందండీ మావగారూ. దానికి చదువుమీద ధ్యాసతగ్గింది పెళ్ళి జేస్తే మంచిదేమో ననిపిస్తున్నది'

సుభద్ర అంతదూరం ఆలోచించిందంటే అది అవశ్య విషయమే!

కానీ ఆడపిల్ల పెళ్ళి చేయటం తన వల్ల అయ్యేపనేనా? కృష్ణశాస్త్రి వుద్యోగి అవుతే చెల్లి పెళ్ళి బాధ్యత తీసుకుంటాడని ఆశించాడు చైనులు. కానీ అతవే కాళ్లనిలదొక్కుకోలేదాయె!

'అమ్మా లలితా. నీకు పెళ్ళి చేయాలను కొంటున్నాం. ఏమంటావ్?'

కుటుంబ స్థితిని గమనించి 'యిప్పుడేం తొందరలే తాతయ్యా? అన్నయ్యకు వుద్యోగం కానీయండి' అని లలిత అంటుందేమోనని చైనులు ఆశ

కానీ లలిత ఎగతాళిగా నవ్వి ఏమన్నది?

'పెళ్ళి చేస్తానంటే ఏ ఆడపిల్ల వద్దంటుంది తాతయ్యా? మీ యిష్టం'

యిక చేసేదేముంది? అన్వేషణలు, అవమానాలు?

సంబంధాలు వచ్చాయి పిల్ల అందరికీ నచ్చింది. ఎటొచ్చీ కట్నాలవద్దే పేచీ!

'పిల్ల అందాన్ని, కుటుంబసంప్రదాయాన్ని చూచి వూరికే ఎవరు చేసుకొంటారండీ. అనవసరంగా మాకు రైలు ఛార్జీలు దండుగ. చేతకానివారు చేతకానట్టు వూరుకో కూడదూ?' అంతా వినుక్కుపోయినవాళ్లే.

'తాతయ్యా! పెళ్ళి చేయటం అంటే వేదమంత్రాల పఠనంకాదు నీకు చేతకాదులే ఎందుకు అనవసరంగా నువ్వు అవమానపడి నన్ను అవమానంపాలు చేస్తావు? నా పెళ్ళి నేనే చేసుకొంటాలే.'

ఎలా? – అనుమానాలు. భయాలు, కానీ లలితను తను ఏమనటం?

ఆలోచిస్తూనే చైనులు హరిజనవాడలో ప్రవేశించాడు.

ఒకప్పుడు – ఆయన హరిజనవాడలో అడుగు పెట్టటమే అదృష్టం అనుకున్న కాలంలో – అతను వాళ్ళ యిళ్ళకు పోయి మంచిచెడ్డలు విచారించాడు.

'అంటరానితనం ధర్మవిరుద్ధం. అసలు కులవ్యవస్థే గుణకర్మ ప్రాతిపదికలపై నెలకొల్పబడింది. బ్రాహ్మడిగా నా ధర్మాన్ని నేను విసర్జించిననాడు నేను బ్రాహ్మణుడిని కాను కులంహీనుడిని'' అని అతను ధర్మబోధనలు చేస్తుంటే 'ఆదిత్య అవతారం, అగ్నికి అనుంగు సోదరుడు' అని పొగిడేవారు.

కానీ యివాళ? ఆయనని చూచీ చూడనట్లు తల దిప్పుకొంటున్నారు అక్కడిజనం. మొహాలు ముడుచుకొంటున్నారు – కొందరు అతడి వేషాన్ని ఎగతాళి చేసుకొంటూ మాటాడుతున్నారు, మరికొందరు అతడిని అస్పృశ్యుడిని చేసి తమ వాడలోకి వచ్చినందుకు విమర్శిస్తున్నారు.

'ఆదెయ్యా' వొక చిన్న యింటిముందు నిలబడి చైనులు కేకవేసేడు నాలుగైదు సార్లు పిలవగా లోపలినుంచి వో మధ్యవయసు యువతి బయటికి వచ్చి చైనులును చూచి మొహం చిటించింది

'ఆదెయ్య యింట్లో వున్నాడా లక్ష్మమ్మా?''

'నా పేరు లక్ష్మమ్మకాదు మోహదున్నిసా'' అంది కర్కశంగా ఆమె

''అలాగే ననకో పేరులో ఏముంది?''

''తాపెడ్డకోతి వనమంతా సెరిసిందని. . మీరు బాగుపడరు ఇంకోర్ని బాగుపడనివ్వరు. మీ యవ్వారం ఏం బాగా లేదండీ.''

''ఏం జరిగిందమ్మా ఎందుకలా వుద్రేకపడ్తావు?''

''వాడ వాడంతా వో దోవన నడుస్తుంటే యీ వొక్కడూ మరో దోవన నడుత్తానంటాడు మీ వల్లకాదూ? ఆడి బుర్రలోకి ఏ శాత్రాలు ఎక్కించేరో ఏమో? మాఇంటికి యినమై సంప్రుతోంది''

''అయ్యయ్యో నాకేం తెలీదమ్మా. యింతకి ఆదెయ్య లేడా యింట్లో?''

''లేడుకానీ ఆదెయ్యను షాజహాన్‌ను సెయ్యాల్సిన బాద్దెత మీమీదే వుందట మీ మాట వాడికి గురి లేకపోతే మా వుసురు కొడ్తుంది మీకు. ఊ...''

ఆమె లోపలికిపోయి విసురుగా తలుపు మూసుకొంది.

చైనులు 'వుస్సు'రనుకొంటూ వెనక్కి తిరిగేడు


మేఘాలు లేని ఈ జడివాన ఏమిటి?

ఆదెయ్య రామశర్మ స్నేహితుడు. అసలు పేరు ఆదినారాయణ

చైనులంటే అతనికి మొదటినుంచీ భక్తి గౌరవాలున్నాయి.

రామశర్మ యితడిని చెడగొట్టేడో, లేక యితనే రామశర్మను చెడగొట్టేడో, లేక యిద్దర్నీ యింకెవరన్నా చెడగొట్టేరో కాని యిద్దరూ చెడుమార్గాల్లో పడ్డారు.

రామశర్మ చచ్చిపోయి భార్యా బిడ్డలకు దూరమయ్యాడు ఆదెయ్య బ్రతికి వుండీ భార్యా పిల్లలకేకాక, హరిజన వాడకి మొత్తం వూరికే దూరమయ్యాడు. అతను తాగుతాడు. జూదం ఆడుతాడు ముండల ముఠాకోరు. పోనీ యివన్నీ రహస్యంగా చేస్తాడా అంటే లేదు పైగా తాగి బజారునపడి అందర్నీ



వివాహాది శుభ కార్యములకు-
విందు భోజనములకు,
ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.
నమ్మకమైన
పాత బియ్యం
పరి శుభ్రముగా బాగు చేయబడినవి
శ్రీ విజయ రైస్ కంపెనీ
గవర్నరుపేట: విజయవాడ-2
ఫోను చేసిన వెంటనే హోమ్‌డెలివరీ చేయబడును
ఫోన్ 73704

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

జ్యోతి మిక్సర్ కం గ్రైండర్

నెలకు రు. 20 ల వాయిదాల పద్ధతిపై 2 స్పీడ్‌ల
జ్యోతిమిక్సర్ కం గ్రైండర్ పొందండి!
1 సంవత్సరం గ్యారంటీ కలదు
నేడే మీ ఆర్డరు పంపండి.
సపూరా రేడియో ఎలక్ట్రానిక్స్
శివాలయం వీధి,
నర్సాపూర్-534275,
ప॥ గో॥ జిల్లా (ఆం.ప్ర)

మీ మనసులను ఆహ్లాదపరిచే
(బొమ్మ బొమ్మలతో)
నవజ్యోతి వారి నవలాజ్యోతులు
ఉషస్సు - ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి - రూ|12-00 (ఉషస్సు+ప్రేమ్‌నగర్ నవలికలు)
పసిడి కిరణాలు - కుమారి ప.శ్యామలారాణి - 12-50 (ఆంధ్రప్రభ సీరియల్)
శుభోదయం - శ్రీమతి డి. కామేశ్వరి - 12-50 (డైరెక్టు నవల)
రాగరేఖలు - శ్రీమతి మాదవపెద్ది పూర్ణశ్రీప్రసాద్ - 11-00 (ఆంధ్రపత్రిక సీరియల్)
అనుబంధాలే బంధాలైతే - ఆచంట ఉమాదేవి - 15-00 (ఆంధ్రప్రభ సీరియల్)
రాళ్ళూ-రత్నాలు - యలమంచిలి ఝాన్సీలక్ష్మి - 15-00 (డైరెక్టు నవల)
అసూయానలం - ముద్దంశెట్టి హనుమంతరావు - 11-00 (డైరెక్టు నవల)
మీ దగ్గరి బుక్‌షాపుల్లో అడగండి - లేదా,
పుస్తకం వెలలో రూపాయి తగ్గించి, MO పంపండి
ఆ రూపాయికి V.P.P లో పంపుతాము
నవజ్యోతి పబ్లికేషన్స్
పటూరు రోడ్, విజయవాడ-2.

నిషా

తిడాడు పొంగతనాలు కూడా చేసేవాడని చెప్పుకొంటారు.

ఊరు మొత్తానికి 'రౌడీ వెధవ', పనికి మాలిన వెధవ

అంతా తిట్టేవారేకాని అతడితో మంచి మాట మాట్లాడేవారు వూళ్ళో వొక్కరూ లేరు సంఘ బాహ్యుడికింద చూస్తారంతా. అతమూ ఎవరినీ లెక్కచేయడు ఎప్పుడూ నిషాలోనే వుంటాడు

అతడు లెక్కచేసేది చైనుల్నే అతన్నో మనిషికింద చూచి అతని బలహీనతలకు జాలిపడి, మంచి మాటలు మాట్లాడేదీ చైనులే!

'తాగుబోతునని, తిరుగుబోతునని నన్ను తిట్టి వదిలేకానీ, నాకన్నా ఎదవలయ్యా యీ జనం? డబ్బునిషా ఎక్కి సతున్నారు జనం దర్మాదర్మాలు ఎవరిక్కావాలయ్యా? మా ఎదవలంతా మతం మార్చుకొంటారుట'

ఆ మధ్య వూళ్ళో హరిజనులకీ, భూస్వాములకీ మధ్య ఏవో స్పర్థలొచ్చాయి దాన్ని ఆధారం చేసుకొని కొందరు హరిజన యువకులు విజృంభించారు తమ పెద్దలకి మతం మార్పిడిని గురించి నూరిపోసేరు. ఆ యువకులకి నాయకుడు మాధవ్

మాధవ్ పట్నంలో పెద్ద చదువులు చదివేడు కాలేజీ రాజకీయాల్లో ప్రముఖ స్థానం వహించాడు చదువు అయ్యాక పెద్ద వుద్యోగం వచ్చింది కూడా కానీ అతను వుద్యోగాన్ని కాదని గ్రామంలో తనవాళ్ళను వుద్ధరించడానికి కంకణం కట్టుకొన్నాడు.

'ఆడు- ఆ మాదవ్‌గాడున్నాడే బాబు గోరూ- ఆ డొట్టి ఎదవ అడికి అసలు మతం వుంటే కదా మార్చుకోటానికి! ఏడనుంచో డబ్బు సంపాదించడానికి ఎత్తులు. ఆశపెట్టి వాడలో జనంసేత యిసం తివిపిస్తున్నాడయ్యా'

ఆ రోజు ఆదెయ్య చెప్తుంటే ఆ విషయాన్ని గురించి చైనులు పట్టించుకోలేదు.

కానీ వున్నట్టుండి హరిజన వాడవాడంతా వొక్కసారిగా ముసిల్ములుగా మారినట్లు వార్త గుప్పుమంది. వాడలో పిల్లా పాపలతో సహా అందరి పేర్లూ మారిపోయాయి. తమని అస్పృశ్యులుగా చూచి అవమానాల పాలు చేస్తున్నందువల్లే ఆత్మాభిమానంతో మతం

మార్చుకొన్నామన్నాడు మాధవ్ ధనాశతో ఆ పని చేసేరని కొందరు విమర్శించార

చిత్రం ఏమంటే అంత వాడలో నూ మతం మార్చుకోని కుటుంబం ఆదెయ్యదే. అది చిత్రంగా చెప్పుకొన్నారంతా!

యిది జరిగేక ఆదెయ్య చైనులుకి కనిపించనేలేదు ఇవాళ అతనితో పనుండి యింటికి వెళ్తే అతని భార్య లలిత బర్త మతం మార్చుకోక పోవటానికి కారణం చైనులని నిందించింది

యిలు దగ్గరవుతోంది చైనుల శరీర మంతా ఏదో నీరసం ఆవహించింది ఆఖరి ప్రయత్నంగా ఆదెయ్యను అప్పు అడిగి మనవడిని ఢిల్లీ పంపేద్దామనుకొన్నాడు యిక యిప్పుడేం చేయటం?

'దండాలండీ చైనులు బాబుగోరూ..'

ఇంటి అరుగుమీద ఆదెయ్యను చూస్తూనే ప్రాణం లేచివచ్చినట్లయింది చైనులుకు కానీ ఆదెయ్య మంచి నిషాలో వున్నాడే?

* * *

తన పెళ్ళి విషయంలో లలిత ఓ నిశ్చయానికొచ్చేసింది. తన నిర్ణయాన్ని తల్లితో తాతయ్యతో చెప్పాలి, కానీ యిదేమిటి?

మనసు సంశయాల పుట్ట అవుతున్నదేం? గుండె దడదడలాడుతున్నదేం? నాలుక ముద్ద కట్టుకుపోతున్నదేం? తన ధైర్యమంతా ఎక్కడికి పోయింది?

'తాతయ్యా! నా పెళ్ళి నేనే నిశ్చయించు కొన్నా''

'సంతోషమమ్మా వరుడెవరు?'

'వరుడు... మాధవ్.. అదే-మహమ్మద్ ఇబ్రహీం'

చైనులు కళ్ళు ఎర్రనయ్యాయి. కోపంగా లేచాడు తల్లి ఏడుపు, మొత్తుకోళ్ళు ఆరంభించింది

'అంటే నువ్వు – నువ్వు మతం మార్చు కొంటున్నావా?'

'ఏం తప్పా? నాకు మైనారిటీ తీరింది. గుర్తుందా?'

చైనులు కోపంగా ఏమో అంటున్నాడు. తను అంతకన్నా పెద్దగా వాదిస్తున్నది. మధ్యలో తల్లి ఏడుపు, కన్నీరు. అంతా గందరగోళం.

* * *

ఆలోచనా మాత్రంగానే లలిత మనసు గందరగోళమయింది పెద్దలతో ముందుగా చెప్పి పర్మిషన్ తీసుకోకపోతేనేం?

కాగితం, కలం తీసుకొని తన ఆలోచనల్ని నిర్ణయాన్ని రాసింది. ఉత్తరాన్ని కవర్లో పెట్టింది.

ముందు చావిడిలో చర్చ చెవినబడింది కవరు చేత బట్టుకొనే గదిదాటి సావిట్లోకి వచ్చింది.

అక్కడ చైనులు, కృష్ణశాస్త్రి, సుభద్ర, ఆదెయ్య వున్నారు. చర్చనీయాంశాన్ని క్షణంలో గ్రహించింది లలిత తాత, తల్లి, కృష్ణ శాస్త్రికి డబ్బిచ్చి, ఎలాగైనా ఢిల్లీకి పంపాలని ప్రయత్నిస్తున్నారు అతను వెళ్ళనంటున్నాడు.

'తాతయ్యా మీ ఆరాటాన్ని, ప్రేమను నేను అర్థం చేసుకున్నాను, కానీ మీరు కూడా నా మనోస్థితిని అర్థం చేసుకోండి. చాలా తీవ్రంగా ఆలోచించి నేనో నిర్ణయానికొచ్చాను నా నిర్ణయాన్ని విని కేవలం తప్పులుపట్టే దృష్టితోకాక సానుభూతితో అర్థంచేసుకొని ఆలోచించండి'

కృష్ణశాస్త్రి మాట్లాడటం ఆపి అందరి వైపూ చూడాడు. వొక్క ఆదెయ్య తప్ప అంతా అతని నిర్ణయంకోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు ఆదెయ్య గుంజకు ఆనుకొని జాగిలబడి, నిషా నిండిన కళ్లతో యింటకప్పును చూస్తున్నాడు


'యిది రిజర్వేషన్ల యుగం తాతయ్యా మనిషికి అత్యద్భుతమైన ప్రజ్ఞ, మేధా సంపత్తి అయినా వుండాలి. కాకపోతే రాజకీయంగా, ఆర్థికంగా, పలుకుబడివున్న కుటుంబంలోనో, అతితక్కువ కులంలోనో పుట్టాలి మిగతా వారంతా త్రిశంకు సంతతే పైకి పోలేరు క్రిందస్థానంలేదు మధ్యలో మాకోసం ఓ స్వర్గాన్ని కట్టటానికి విశ్వామిత్రుడు యింకా పుట్టలేదు.

మనవూళ్ళో హరిజనులంతా ముస్లింలుగా మారిపోయారు. ఆ వార్త విన్నాక నాకో ఆలోచన వచ్చింది. మనం హరిజనులుగా ఎందుకు మారకూడదు? అలాగన్నా మనం రిజర్వుడుక్లాసులోకి చేరిపోతాంగా? వుద్యోగాలొస్తాయిగా? ... పోనీ మీరంతా వొద్దు తాతయ్యా, నేనొక్కడినీ హరిజనుడిగా మారటానికి మీ ధర్మశాస్త్రాల్లో మార్గం ఏమైనా వుంటే చెప్పరూ?'

ఒక్క క్షణం నిశ్శబ్దం. అంతా యిప్పుడు చైనులువైపే చూస్తున్నారు

"నాకు అభ్యంతరంలేదు శాస్త్రీ, నీ బాధను నేను అర్థం చేసుకొన్నాను. కానీ యివాళ మనం పెంచి పోషిస్తున్న తరహా కులవ్యవస్థకే ధర్మశాస్త్రాల్లో స్థానంలేదు. యిక కుల మార్పిడికోసం ధర్మశాస్త్రాల ప్రసక్తి ఎందుకు? అందుకు యీ నూతన ధర్మాల నాశ్రయించాల్సిందే ఆ పైన నీ యిష్టం" చైనులు సభను ముగిస్తున్నట్టు లేవబోయాడు.

"ఒక్క క్షణం తాతయ్యా! కులం మార్పిడికి మీ సనాతన ధర్మశాస్త్రాలూ, యీనాటి ఆధునిక శాస్త్రాలు ఏవీ అంగీక






తయారుచేయువారు:
శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు Regd
P.B.No.35, శ్రీ మహల్ మచిలీపట్నం, A.P.



వరముల బలహీనత, గుప్త రోగములకు

**ఉత్తమ చికిత్స !**



పెండ్లికి ముందు,
పెండ్లి తర్వాత
సంప్రదించండి

**Dr. Z. H. ROY**
(Govt Rdgd)
**Dr K. Kesava Rao** (GovtRegd)

**ఆసియా క్లినిక్**
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్
సంధ్యాటాకీస్ ఎదుట,
హైదాబాద్ – 500020.
కృష్ణాటాకీస్ వద్ద, కడప – 1.



## కావాలి

బ్రహ్మశ్రీ మల్లాది
సూర్యనారాయణ శాస్త్రిగారి

**సంస్కృత వాఙ్మయ చరిత్ర**

**వైదిక వాఙ్మయము**

అమ్మదలచుకున్నవారు తమకి కావలసిన
వెలని తెలుపుతూ
ఈ క్రింది చిరునామాకి రాయ ప్రార్థన.

బాక్సు నెం. W-14
C/o ఆంధ్ర సచిత్ర వార పత్రిక
గాంధీనగరం, విజయవాడ-3.


## నిషా

రించవు కానీ మతం మార్పిడికి అన్ని శాస్త్రాలూ అంగీకరిస్తాయిగా ? అయితే నేనూ ఇస్లాంమతంలో చేరిపోతాను '

'శాస్త్రీ' అరిచింది సుభద్ర.

'నువ్వూరుకోమ్మా ఆవేశపడకు' అంటూ సుభద్రతో అని మళ్ళీ తన స్థానంలో కూర్చున్నాడు చైనులు.

'అయితే మతం మార్పిడితో నీ సమస్య లన్నీ పరిష్కారమయి పోతాయంటావా శాస్త్రీ ?'

'ఏమో తాతయ్యా కానీ అక్కడ ఆ ఆశ వుంది. ఆకర్షణవుంది యిక్కడ ఏమీ లేదే ! భవిష్యత్తు సంగతెలావున్నా వెంటనే నాకు వాళ్ళు ఉద్యోగం యిప్పిస్తామన్నారు. ఉద్యోగం అక్కర్లేదనుకొంటే వ్యాపారం చేసుకోటానికి డబ్బిస్తారు ఏ ఆశా, ఆధారం లేకుండా నేం బతకటమెలా తాతయ్యా ?' కృష్ణశాస్త్రి చేతుల్తో మొహం దాచుకొని ఏడవసాగేడు

'అయితే నీ యిష్టం శాస్త్రీ. అదే నీ అభీష్టమవుతే నాకు అభ్యంతరంలేదు' అంటూ చైనులు లేచాడు సుభద్ర వద్దకెళ్ళేడు. ఆమె కన్నీటిని గుడ్డలోకి కుక్కుకొంటూంది.

'తొలి మానవుడు పుట్టంగానే ఆలోచించిందీ, అన్వేషించిందీ తిండికోసమే సుభద్రా. కడుపునిండేకనే మనిషి మతాన్ని గూర్చి ఆలోచించాడు. ఆకలివేసో, ఆకర్షణలకు లొంగో, వాటిని సంతుష్టిపర్చే దోవలు వెతుక్కొంటున్నారుకొందరు. వాళ్ళని కాదనే అర్హతమనకు లేదు. తనది వొట్టిభ్రమ అని తెల్సుకొన్న రోజు వాడు మళ్ళీ తిరిగి నీ మాతృత్వపు వొడిలోకి రాకపోడులే. వాడిని ఆశీర్వదించి పంపు.'

సుభద్రమ్మ కొడుకు వైపు మెల్లగా నడుస్తోంది.

'అమ్మా సుభద్రమ్మా. వొక్క చ్చెనం అక్కడే ఆగిపోమ్మా' ఆదెయ్య గుంజకు నిటారుగా ఆనుకొని కూర్చుంటూ అన్నాడు.

'స్వైమలు బాబుగోరూ. మీరు దెర్మ ప్రెబువులు. నేను తాగుబోతోడిని. తిరుగుబోతోడిని, దొంగని రౌడీని. వూరంతా నన్ను 'పనికిరాని ఎదవ' అని తిట్టేంది నా వోశె



## ఎదురు !

మేం –
ఎవరు ఏమిచ్చినా
దాచుకుంటాం
ఎక్కడ ఏమున్నా
దోచుకుంటాం –
మీరు పుట్టించిన పాపలం
మేం ! మీ 'పాల'కులం !!

– ఆచార్య తిరుమల


నన్ను ఎలేసేరు కొందరు నన్ను గొంగలి పురుగులా సూత్తారు మరి కొందరు నన్ను యిషప్పురుగులా సూత్తారు ఏదైనా నేను పురుగులాంటోడినే కాని మనిసిని మాతరం కాను. దర్మప్రెబువులకి పురుగు సేత రం సెప్పటం సిత్రంగానే వుంటది కానీ తప్పదు మరింక

సిన్నతనంలో బాగా సదవట్లా లేదని బడి పంతులుగోరు నన్ను కొట్టేరు నేను ఏడుత్తన్నా సదువు రానందుక్కాదు పంతులుగోరు కొట్టినందుకు. అప్పుడో తెలివిగల వోడేం సేసేడో తెల్సా బాబూ, బడి మాని పించి నన్ను తీసికెళ్ళి సీట పేక నేర్పేడు. మరోసారి నాకూ నా పెళ్ళానికీ పోట్లాట వచ్చింది. దాన్ని సితకబాదినా. మనసు బాగా లేక నేను ఏడుత్తా ఎక్కడో కూర్చుంటే మరో మగానుబావుడు ఏం మంతరం సెప్పేడో తెల్సా బాబూ? బాదలన్నిటినీ పోగొట్టేది 'సారాయి విషా' యే అన్జెప్పి తీసుకెళ్ళి సారాయి పోయించాడు. సారా అలవాటయ్యాక సంపాదించిన డబ్బంతా తాగుడుకు కర్చుపెట్టేసి వో రోజు కూటికి గింజలు లేకుండా యింటికొచ్చా. అప్పుడు నా పెళ్ళాం వన్నేమని తిట్టిందో తెల్సా? 'మగాడన్నాక దొంగతన మన్నా సేసి పెళ్ళాం పిల్లల్ని పోషించాలిరా. దమ్ముంటే దొంగతనం సేసి సంపాదించుకురా' అంది. పెళ్ళాంసేత అంత మాటనిపించుకొన్నాక దొంగతనం సేయకుండా ఏ మగాడుంటాడు బాబూ? యింకోసారి నా పెళ్ళాం పుట్టింటికెళ్ళి పది రోజులుంది. నా మనసంతా తిక్క తిక్కగా అయిపోయింది. నాకూ నా భార్యకూ తగాదా పెట్టాలని సూత్తన్న




# లోక ధర్మాన్ని పాటించాలి

దుష్టులైన రాక్షసులు జన్మాంతరంలో క్రూరులైన రాజులుగా పుట్టి ప్రజలను నానా కష్టాలూ కలిగిస్తూ వుండగా, వారి భారం మొయ్యలేక భూదేవి మహావిష్ణువుతో మొరపెట్టుకొన్నపుడు, ఆయన, ఆమెకు అభయం ఇచ్చాడు, తాను కృష్ణుడుగా అవతరించి దుష్టులని సంహరిస్తానని. అలాగే శ్రీహరి శ్రీకృష్ణుడుగా అవతరించి తన ధర్మాన్ని నెరవేర్చుకున్నాడు.

యాదవ కులంలో ముసలం పుట్టి, తమూలంగా తనవారందరూ నశిస్తున్నపుడు శ్రీకృష్ణుడు తటస్థంగా ఉండిపోయాడనీ, కౌరవులకూ, పాండవులకూ పరస్పర విద్వేషం పెరిగి, మహాయుద్ధం సంభవించనున్నప్పుడు తాను రాయబారం వహించి యుద్ధాన్ని నిలిపి వెయ్యడానికి ఎంతో ప్రయత్నం చేశాడనీ, ఇట్టి వ్యత్యాస భావం అతనికి ఎందుకు కలిగిందనీ కొందరికి సందేహం కలగడం సహజమే !

యుద్ధం జరిగితేనేగాని దుష్ట నాశనం సాధ్యం గాదు. కాబట్టి యుద్ధం జరగవలసిందే అనీ, అది అనివార్యమనీ శ్రీకృష్ణునికి తెలుసును. అయినా అతడు సంధికోసం రాయబారం నడపడం లోకధర్మాన్ని పాటించడానికే! అతడు సాక్షాత్తుగా భగవంతుడే అని విజ్ఞులు భావించినా, అజ్ఞులు, అతడు సామాన్య మానవుడనే అనుకొన్నారు. ఇట్టి స్థితిలో ప్రజా సామాన్యానికి తనపై సదభిప్రాయం కలగడానికి ఆయన కౌరవ పాండవులకు సంధి కుదర్చడానికి యత్నించడమే ఉత్తమమార్గం. సంధి కుదరదని ఎరిగి కూడా లోక ధర్మాన్ననుసరించి ఆయన యత్నించాడు.

అయితే ఈ ప్రయత్నం తన వారి విషయంలో ఎందుకు చెయ్యకూడదూ ? అంటే— దానికి సమాధానం లేకపోలేదు

మహామునుల శాపం కారణంగా యాదవుల నాశనం తప్పదని శ్రీకృష్ణునికి బాగా తెలుసును. మునులను అవమానించడంలో తన సంతానం ప్రధాన పాత్ర వహించినది అందువల్ల తాను ఏమి చెయ్యడానికీ సాధ్యంకాని పరిస్థితి ఏర్పడింది అయినా పూర్తిగా ఉపేక్షించలేదు పుట్టిన ముసలాన్ని పూర్తిగా అరగతియ్యాలని చెప్పి, అలా చేయించాడు చివరకు మిగిలిపోయిన ములికి వంటి దాని భాగమే ఆయన అవతారాన్ని చాలించడానికి కారణమున్నా అయినది శ్రీకృష్ణుడున్నూ యాదవ వంశంలోనివాడే కదా మరి !

ఆయన భగవంతుడే అయినా, మానవుడుగా అవతరించినందున, మానవ ధర్మాలను పాటించక తప్పదు

---

పోడాకడు తిక్క తగే మారగం మాపించేడు. యెబిసేరంలో మజా తెల్సిన ఆ అలవాటు మానేదెలా బాబుగోరూ ?

సేతిరిగారి బాధలు, సమస్యలు— అదిగో అప్పటి నా బాదల్లాంటివే. ఆరికి ఆరు కను క్కొన్న మారగాలు నాకు సెప్పేటువంటివే. నా కట్టాలు ఆనాడు తీరేయా? అలవాట్లు పెరిగేయి. నిషా పెరిగింది. బాదలు పెరిగి నాయి నాకు ఆ అలవాట్లు సేసినోళ్లే నన్ను అసెయ్యించుకొంటున్నారు యియ్యాల.

నడిసికి బాదలు వొచ్చినప్పుడు 'నిసాలు' సూపి కొందరు మోసాలు సెయ్యొచ్చు. మరి కొందర్ని నిసాలే లాగెయ్యొచ్చు అట్టాగని నిసాలు మంచివంటారా ఏంటిబాబూ మీరు? విలుకలున్నాయని యిల్లు సిచ్చుపెట్టుకోటం ఏదర్మసేత్తరం ప్రకారం న్నాయంబాబయ్యా? జూదగోడిని, తాగుబోతుని, ముండలముటా కోరుని, దొంగని అవుతే నా భాదలుతీరాయా? నిసాలు పెరిగేయి. సేత్తిరిగోరూ. మతం మార్చిడి కూడా ఓ నిసానేబాబూ! మొదట్లో హాయిగానే కనిపిత్తుంది కానీ దానివల్ల బాదలు తీరవు బాబూ ! మీ బాదలు పెరుగుతాయి. ఆలోసించుకోండి '

ఆదెయ్య పై పంచె దులుపుకొని లేచేడు

'అదెయ్యా, తాత్కాలికమైన బాధకు భయపడి మౌలికమైన ధర్మాన్ని వదులుకొని పారిపోయే పిరికితనం నాలో పేగొట్టేవు ఆదెయ్యా! నా నిషాను నీ 'నిషా కథ' తో వదిలించావు. నీకు కృతజ్ఞుడిని '

'తాగుబోతోడి నాలుగు మాటలకే మనసు మర్చుకొన్నారా సేత్తిరిగోరూ? అంటే మా వాడలో వోల్లకిలాగా మీ తలకి ఆ నిసా ఎక్క లేదన్నమాట !'

ఈలోగా లలిత మెల్లగా చైనులు దగ్గరికి వచ్చింది చేతిలో కవరును ముక్కలు కింద చించి ఆయన కాళ్ళపైన పోసింది

'మీరంతా నా బలహీనతను క్షమించండి తాతయ్యా' అని ఏడుస్తూ చైనులు కాళ్ళ మీద పడిపోయింది !